నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

ఆదివారం 17, డిసెంబర్ 2023 | పేజీలు: 04




# మావోయిస్టు నుంచి మంత్రిగా..

- సీతక్క పొలిటికల్ జర్నీ!
- ఆడవుల నుంచి అసెంబ్లీ వరకు..
- మావోయిస్టు జీవితం నుండి లాయర్‌గా మారి..
- ఒకప్పుడు తుపాకీ పట్టిన మావోయిస్టు సీతక్క ఇప్పుడు తెలంగాణ మంత్రి



**హైదారాబాద్ డిసెంబర్ 17 (నేటి ఫోకస్ న్యూస్):**

**తెలంగాణ కాంగ్రెస్‌లో** మహిళాఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకు న్నారు.. ములుగు ఎమ్మెల్యే సీతక్క. సాధారణ ఆదివాసీ కుటుంబంలో జన్మించిన ఆమె ఎన్నో కష్టాలను ఎదిరించి.. ప్రజల కోసం పోరాటం చేస్తూ.. ఎమ్మెల్యే స్థాయికి వచ్చారు. తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుంచి మరోసారి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రిగా అనుము ల రేవంత్ రెడ్డితో పాటు పలువురు నేతలు మంత్రులుగా ప్రమాణ స్వీకా రం చేశారు. వీరిలో ములుగు ఎమ్మె ల్యే సీతక్క కూడా..మిగతా 2లో..

## ఉత్సాహంగా ముగిసిన జోనల్ లెవెల్

# స్పోర్ట్స్ మీట్

- హెూరా హెూరీగా అచ్చంపేట నల్లగొండ మధ్య సాగిన కబడి
- సాంప్రదాయ నృత్యాలు చేసిన గిరిజన విద్యార్థులు
- స్టేట్ మీట్‌లో పాల్గొననున్న నైపుణ్యం కలిగిన గిరిజన క్రీడాకారులు
- జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చేతుల మీద బహుమతుల ప్రధానం

2 లో..





## మొదలైన కరెంటు

# కష్టాలు?

- నల్లమల్లలో పవర్ కట్
- కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కట్ అన్న కేసీఆర్ మాట నిజమేనా?



3 లో

# మావోయిస్టు నుండి మంత్రిగా..









(మొదటిపేజీ తరువాయి..)

ఉన్నారు. కరోనా సమయంలో తన సేవలతో రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిన సీతక్క.. ఇప్పుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సీతక్క అసలు పేరు అనసూయ దంసారి. సీతక్కగా పరిచయమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆమెకు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ ఓ రేంజ్ లో ఉంటుంది. నిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి సమస్యలపై పోరాడుతూ.. నియోజకవర్గాల్లో స్వయంగా పర్యటిస్తూ అభివృద్ధికి పాటుపడుతుంటారు.అందుకే ఆమెను పేద ప్రజల పెన్నిధి అంటారు. డిసెంబర్ 7, గురువారం.. హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు..

కరోనా సమయంలో సీతక్క ప్రాణాలకు తెగించి గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తూ.. వారికి కావాల్సిన సరుకు లు స్వయంగా అందించారు. అప్పటో సీతక్క చూపించిన తెగువ సోషల్ మీడియాలో హల్ చల్ అయ్యింది. ఒక సామాన్య మహిళ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించి.. నేడు ఒక మంత్రి స్థాయికి ఎదిగింది. సీతక్క వరంగల్ జిల్లా ములుగు మండలం.. జగన్నపేట గ్రామంలో ఆదివాసీ కుటుంబంలో జులై 09,1971 లో జన్మించింది.తండ్రి సమ్మయ్య, తల్లి సమ్మక్క దంపతులకు ఆమె రెండో సంతానం. సీతక్క ములుగు జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ.. పదవ తరగతి వరకు చదువుకున్నారు.చిన్ననాటి నుంచే ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించడం మొదలు పెట్టారు.

తెలంగాణ కాంగ్రెస్‌లో మహిళా ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్నారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఆమె ఒక సెంటిమెంట్ గా మారారు అనడంలో అతిశయోక్తి లేదు. విద్యార్థి దశ నుంచే పోరాట జీవితం మొదలు పెట్టిన ఆమె.. జననాట్య మం డలి ద్వారా గద్దర్,విమలక్క లాంటి వారితో గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ వచ్చారు. గిరిజనులపై అటవీ అధికారుల దాష్టికం, ఆదివాసీలపై రాజకీయ నాయకులు..వారికి సహకరిస్తూ పోలీసులు చేస్తున్న దౌర్జన్యాలపై సీతక్క కన్నెర్ర చేశారు. భూస్వాముల, రాజకీయ నేతలు,వారికి తొత్తులుగా మారిన పోలీసుల ఆగడాలను ఎదుర్కోవాలంటే పోరాటం ఒక్కటే మార్గం అని ఆమె 1988లో నక్సల్స్ పార్టీలో చేరారు. అప్పుడు సీతక్క వయసు 14 ఏళ్లు, పదవ తరగతి చదువు తున్నారు. నక్సల్స్‌లో చేరిన తర్వాత ప్రజలకు న్యాయం చేయాలనే తన ఆకాంక్షను నెరవేర్చడం ప్రారంభించారు. అలా అణగారిన ప్రజల్లో చైతన్యం కోసం పదిహేనేళ్ళకు పైగా మావోయిస్టుగా అజ్ఞాతవాసం గడిపారు.తన బావ శ్రీరాముడిని పెళ్లి చేసుకొని తన పేరు సీతక్కగా మార్చుకున్నారు.కొడుకు పుట్టిన తర్వాత దళంలో ఉండలేక 1996 లో జనజీవన స్రవంతిలోకి కలిసిపోయారు.అప్పట్లో ఆమెకు పోలీస్,రాజకీయ వర్గాల నుంచి ఎంత ఒత్తిడి ఎదురైనా.. ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ లో ఉద్యోగినిగా చేరి చదువును కొనసాగించారు.

నెలవారి జీతం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ.. ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు సీతక్క. ప్రజా సేవ చేయాలనే ఆమె ఆకాంక్ష రాజకీయాల వైపు దృష్టి మళ్లేలా చేసింది. 2004లో అసెంబ్లీ బరిలో ములుగు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఘన విజయం సాధించి.. తొలిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు.అలా దంసారి అనసూయ అలియాస్ సీతక్క రాజకీయ ప్రస్థానం మొదలైంది. ఎమ్మెల్యే అయిన తర్వాత సీతక్క పేద ప్రజల కష్టసుఖాల్లో స్వయంగా పాలుపంచుకున్నారు.

## కరోనా సమయంలో అలుపెరుగని నేత.. సీతక్క..

కరోనా సమయంలో చాలా మంది నేతలు ఇళ్లకే పరిమితం అయ్యారు.. కానీ సీతక్క తన ప్రాణాలు లెక్క చేయకుండా, ప్రభుత్వ సహాయం లేకుండా తన నియోజకవర్గంలోని గ్రామాల్లో తిరుగుతూ అహారం, నిత్యవసర వస్తువులు స్వయంగా అందజేశారు.ఒక ప్రజా ప్రతినిధి అంటే ప్రజల కోసం పని చేయాలని నిరూపించారు.అప్పట్లో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసాల జల్లులు కురిశాయి. 2017 లో కాంగ్రెస్ లో చేరిన ఆమె 2019 లో ములుగు ఎమ్మెల్యేగా గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా మరోసారి సంచలన విజయం సాధించారు సీతక్క. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించారు.డిసెంబర్ 7న ఎల్బీ స్టేడియంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.దీంతో ములుగు నియోజకవర్గంలో అభిమానులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.ఒక సామాన్య మహిళ అయినా కూడా తన చుట్టూ ఉన్న ప్రజల కష్టాలపై స్పందించి.. వారి కోసం చిన్నతనంలో పోరాటం మొదలు పెట్టారు. మావోయిస్టు జీవితం నుంచి లాయర్ గా మారి రాజకీయంలో తనదైన ముద్ర వేసుకొని నేడు మంత్రి స్థాయికి ఎదిగిన సీతక్క జీవితం ఎంతో మందికి ఆదర్శం అంటున్నారు...

## ఉత్సాహంగా ముగిసిన జోనల్ లెవెల్

# స్పోర్ట్స్ మీట్







ఉమ్మడి మహబూబ్ నగర్ (నేటి ఫోకస్ న్యూస్)-ఆర్.భరత్
డిసెంబర్ 16

అచ్చంపేట ఎన్టీఆర్ మీనీ స్టేడియం నిర్వహిస్తున్న జోనల్ లెవెల్ స్పోర్ట్స్ గేమ్ మేట్ చివరి రోజు ఫైనల్ మ్యాచ్ ఆడి గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా ఎస్ఈఎంఓ డి తిరుపతయ్య అధ్యక్షతన నిర్వహించిన బహుమతుల ప్రధాన ఉత్సవ సభలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి చేతుల మీదగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిటిడిఓ కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ జోనల్లో ఆడిన ఆరు డివిజన్ల గిరిజన క్రీడాకారులకు ఏమనగా నైపుణ్యం కలిగిన 246 మంది క్రీడాకారులను గుర్తించి భద్రాచలంలో 4,5,6,7 తేదిలో జరగబోయే స్టేట్ మీట్ ఈ జోనల్ నుంచి పంపించడం జరుగుతుంది కావున నైపుణ్యం కలిగిన క్రీడాకారులు స్టేట్ మీట్ లో బాగా ఆడి తెలంగాణలో ఉన్నటువంటి 31 జిల్లాల 1657 మంది క్రీడాకారులలో ప్లేన్ ఏరియా జోన్ ను మొదటి స్థానంలో ఉంచాలని తెలియజేయడం జరిగినది అదేవిధంగా మన జోను ఛాంపియన్స్ మెడలో కూడా తీసుకోరావాలని తెలియజేయడం జరిగినది.

### అచ్చంపేటలో జరిగిన జోనల్ లెవెల్ గెలుపొందిన జట్లు..

**వాలీబాల్ విభాగంలో :** అండర్ -17 బాలికల వాలీబాల్ విభాగంలో డివిజన్ -6 నాగర్ కర్నూల్ మొదటి స్థానం గెలుపొందగా రెండో స్థానములో డివిజన్ -5 అచ్చంపేట గెలుపొందడం జరిగినది. బాలుర విభాగంలో డివిజన్ -6 నాగర్ కర్నూల్ మొదటి స్థానం గెలుపొందగా రెండో స్థానంలో డివిజన్ -4 మహబూబ్ నగర్ గెలుపొందడం జరిగినది.

అండర్- 14 బాలికల విభాగంలో డివిజన్ -5 అచ్చంపేట మొదటి స్థానం గెలుపొందగా రెండో స్థానంలో డివిజన్ -6 నాగర్ కర్నూల్ గెలుపొందడం జరిగినది. బాలుర విభాగంలో డివిజన్ -4 వనపర్తి మొదటి స్థానం గెలుపొందగా రెండో స్థానంలో డివిజన్- 5 అచ్చంపేట గెలుపొందడం జరిగినది.

**కబడ్డీ విభాగంలో..:** అండర్ 17 బాలికల విభాగంలో డివిజన్-1నల్లగొండ మొదటి స్థానంలో గెలుపొందగా రెండో స్థానంలో డివిజన్ -2 దేవరకొండ గెలుపొందడం జరిగినది. బాలుర విభాగంలో డివిజన్ -2 దేవరకొండ మొదటి స్థానం గెలుపొందగా రెండో స్థానంలో డివిజన్- 5 అచ్చంపేట గెలుపొందడం జరిగినది. అండర్ 14 బాలికల విభాగంలో డివిజన్ -5 అచ్చంపేట మొదటి స్థానం గెలుపొందగా రెండో స్థానం డివిజన్ -2 దేవరకొండ గెలుపొందడం జరిగినది. అదేవిధంగా బాలు రవి భాగంలో డివిజన్ -5 అచ్చంపేట మొదటి స్థానం సాధించగా డివిజన్ -2 దేవరకొండ రెండో స్థానంలో గెలుపొందడం జరిగినది.

**ఖోఖో విభాగంలో..:** అండర్ 17 బాలికల విభాగంలో డివిజన్- 6 నాగర్ కర్నూల్ అదేవిధంగా డివిజన్ -5 అచ్చంపేట రెండో స్థానం గెలుపొందడం జరిగినది. అదేవిధంగా బాలుర విభాగంలో డివిజన్ -6 నాగర్ కర్నూల్ మొదటి స్థానం సాధించగా డివిజన్ -5 అచ్చంపేట రెండో స్థానంలో గెలుపొందడం జరిగినది. అదేవిధంగా అండర్ 14 బాలికల విభాగంలో డివిజన్- 1 మొదటి స్థానంలో గెలుపొందగా డివిజన్ 6 నాగర్ కర్నూల్ రెండో స్థానంలో గెలుపొందడం జరిగినది బాలు రవి భాగంలో డివిజన్- 4 మహబూబ్నగర్ మొదటి స్థానంలో గెలుపొందగా రెండో స్థానంలో డివిజన్-1 నల్లగొండ రెండో స్థానం గెలుపొందడం జరిగినది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థులు వారి సంప్రదాయ నృత్యాలతోటి క్రీడాకారులను, వివిధ జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులకు, గిరిజన ఉద్యోగ సిబ్బందికి అధికారులను వారి నృత్యాలతో అబ్బురపరిచారు దానిని చూసి అందరూ కేరింతలతో ఉత్సవాన్ని నింపారు. కార్యక్రమంలో అన్ని జిల్లాల స్పోర్ట్స్ ఆఫీసర్ భీమ్లా నాయక్, సుధీర్ మల్లేష్ సీనియర్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, లింగస్వామి, రామ్ లాల్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జె రాజేందర్, అన్ని జిల్లాల ఫిజికల్ డైరెక్టర్స్, టీచర్స్ సువర్ణ పాండు,మోతిలాల్, నాలుగో తరగతి ఉద్యోగస్తులు మద్దెల సురేందర్, మూడవత్ రాంజీ కే.రవి, జి.వెంకటేశ్వర్లు, మల్లమ్మ, లింగమ్మ,పద్మ,లక్ష్మి, ఎమ్.గోపాల్ పాల్గొన్నారు

నేటి ఫోకస్ న్యూస్




# మొదలైన కరెంటు కష్టాలు?

- నల్లమల్లలో పవర్ కట్
- కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కట్ అన్న కేసీఆర్ మాట నిజమేనా?

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారకొండ వెంకటేష్, డిసెంబర్ 16:**

ఎన్నికలు జరగకముందు టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పలు బహిరంగ సభల్లో అన్నట్లుగా కాంగ్రెస్ సోళ్లు అధికారంలోకి వస్తే కరెంటు కష్టాలు తప్పవని పదేపదే తన ప్రసంగంలో చెప్పుకొచ్చిన మాట నిజమవుతుందా....? అన్న ప్రశ్న మొదలైంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల్ల అమ్రాబాద్ మండలం పరిధిలోని శనివారం కరెంట్ పలుమార్లు బందు అవుతూ వస్తుండడం వల్ల ప్రజలు కరెంటు కష్టాలు ఇక మొదలైనట్లేనా.... ప్రజలు చర్చించుకుంటున్నారు. శనివారం సాయంత్రం నుండి ఎనిమిది గంటల వరకు కరెంటు లేక చిమ్మ చీకట్లో ఉండడంపై పలువు రు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కెసిఆర్ మాటలు అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభు త్వంలో కరెంటు కష్టాలు మొదలయ్యాయని ఆ యా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకముం దు బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటలు కరెంటు తిప్పలు లేకుండా చూసినట్లుగా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా అందించాలని రైతులు, ప్రజలు కోరుకుంటున్నారు.



## మహిళలకు ఉచిత ప్రయాణం..
# వీధిన పడ్డ ఆటో డ్రైవర్లు

- బ్రతుకుతెరువు కోసం అప్పు చేసి ఆటో కొన్నాము
- ఫైనాన్సుల తిప్పలు, కట్టలేని దుస్థితి
- లింగాల రోడ్ ఎక్కిన ఆటో యూనియన్ నాయకులు
- ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలి
- లేనిపక్షంలో ఆందోళనలు తప్పవు అంటున్న ఆటో యూనియన్ నాయకులు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 16:**

ఉద్యోగాలు లేక స్వయంకృషితో ఉపాధి ఎంచుకొని బ్రతుకు పోరాటంలో ఆటోలు నడుపుకొని కుటుంబాలను పోషించుకుంటుంటే ఒక్కసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల మా బ్రతుకులు రోడ్ల పాల్ అవుతున్నాయని ఆటో యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున లింగాల మండల కేంద్రంలోని ర్యాలీ నిర్వహించారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలోని శనివారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దాదాపు 40 ఆటోల కు పైగా పెద్ద ఎత్తున లింగాల ప్రధాన రోడ్డు మార్గం వెంట భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు, సరైన టైంలో ఉపాధి అవకాశాలు లేక కుటుంబ బాధ్యత పెరగడంతో ఏదో ఒక పని చేయాలన్న సంకల్పంతో కొంతమంది నిరుద్యోగ యువత ఆటోలనుఫైనాన్సో అప్పుచేసి వచ్చిన డబ్బుతో నెలసరి కొంత ఆటో అప్పు తీర్చుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న మని ఆటో యూనియన్ నాయకులు తెలిపారు. ఉచిత ప్రయాణం మహిళలకు కల్పించడంతో ఆటో వైపు ఎవరు కూడా చూడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో లు నడవకపోవడం పట్ల ఓ పక్క ఫైనాన్స్ సొళ్ళు, మరో పక్క అప్పు తెచ్చి ఆటో తెచ్చుకున్న వారు ఇబ్బందులు పెట్టడంతో దిక్కుతోయక వీధిన వాల్చి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గుర్తించి ఆటో నే నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. లేనియెడల ఆటో యూనియన్ తరపున పెద్ద ఎత్తున పోరాటానికి ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు శివ, వెంకటయ్య, నాగరాజు, శరబంధు, శాలి పైల్వాన్, శేఖర్, హనుమంతు, మల్లేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.





# మతసామరస్యానికి మారుపేరు ఎమ్మెల్యే వంశీకృష్ణ



- మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహీం

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 16**

అచ్చంపేట మండల పరిధిలోని రంగాపూర్ నిరంజన్ కావాలి దర్గాను దర్శించుకోవడానికి రాష్ట్రంలోని కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు నిరంజన్ షావలి దర్గాకు వచ్చి మొక్కులు తెచ్చుకుంటారు. జనవరి 17న జరిగే ఈ నిరంజన్ షా వలి దర్గా ఉర్సు జాతర) దాదాపు ఐదు రోజులు సాగుతుంది హైదరాబాదు నుండి కూడా వేల మంది మొక్కులు తీర్చుకునేటందుకు వచ్చి పోతుంటారు. ఊర్లలో చిన్నప్పుడే మేక పోతులు విడిచి నిరంజన్ దర్గా వద్ద ఫాతిహాలి ఇస్తారు అయితే ఈ దర్గాను మరమ్మత్తులు చేసి కాంట్రాక్టర్ దర్గాకు కలర్స్ వేయకుండా బోడిగా ఉంచారు. నా బిల్లు రాదని కాంట్రాక్టర్ వాదన అయితే ఇప్పుడు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన నల్లమల్ల ముద్దుబిడ్డ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ యొక్క దర్గాకు నా సొంత డబ్బులతో కలర్ వేస్తానని చెప్పి గెలిచిన వెంటనే తన సొంత డబ్బులతో రంగులు వేయించారు. దర్గాకు రంగులు వేస్తానని చెప్పిన మాట నిలుపుకున్నాడని మతసామరస్యానికి అలాగే ఈ దర్గా ప్రత్యేకత ఏమిటంటే ముస్లింల కన్నా హిందువులే ఎక్కువ భాగం వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారు. నిరంజన్ షా వలి దర్గాకు రంగులు వేయటం పై ఎమ్మెల్యే గారిని ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహీం, డి సిసి కార్యదర్శి సంబు వెంకటరమణ,కాటం రమణ గౌడ్ పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ఉమ్మడి అమ్రాబాద్ మండల ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 16**

అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామానికి చెందిన దాసరి గోపాల్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసులు పార్టీ నాయకులు రహీం, వెంకటరమణ, రాజారామ్, శివాజీ లు పాల్గొన్నారు.

## నేడు ఓంశ్రీ స్వామియే శరణం అయ్యప్ప నారికేల పడిపూజ మహోత్సవం

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 16:**



పట్టణ కేంద్రంలోని సోమరాజశేఖర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు 18వ శబరి యాత్ర సందర్భంగా నారికేల పడిపూజ మహోత్సవాన్ని తొర్రూర్ పట్టణంలో నిర్వహించనున్నారు..ఈ మహోత్సవానికి పాలకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అభివృద్ధి ప్రదాత ఝూన్సీ రాజేందర్ రెడ్డి హాజరవుతారు..నేడు ఉదయం ఐదు గంటలకు గణపతి హెూమంతో ప్రారంభం 9:00గంటలకు పడిపూజ కార్యక్రమంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామికి అభిషేకాలు మహా ఘనంగా నిర్వహించనున్న గురుస్వాములు మాజేటి నరసింహారావు మూర్తి రేణిగుంట్ల శివశర్మ,గురు స్వాములు మాలాధారణ స్వాములు పాల్గొంటారు.. ఈ యొక్క పడిపూజ మహోత్సవానికి ఇదే ఆహ్వానంగా మన్నించి పూజకు హాజరై శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి.. పూజా అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరుగును. సకాలంలో కుటుంబ సపరివార సమేతంగా హాజరు కాగలరు.

## నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు ప్రాధాన్యత కల్పించాలి

- వరంగల్ జిల్లా వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సయ్యద్ అసద్

**హనుమకొండ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 16:**

వికలాంగులకు ప్రజా ప్రభుత్వం నియమించు నామినేటెడ్ పోస్టులలో నిరంతరం వికలాంగుల కొరకు సేవలందిస్తున్న వారికి అవకాశం కల్పించాలని వి-జాక్ వరంగల్ జిల్లా కన్వీనర్ సయ్యద్ అసద్ ఈ రోజు జరిగిన వరంగల్ వి-జాక్ ప్రత్యేక సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వాస్తవంగా ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాత్రమే మొదటిగ తమ పార్టీలో వికలాంగులకు రాజకీయ ప్రాధాన్యం కలిపించిన పార్టీ కాబట్టి ప్రస్తుతం నియమించే నామినేటెడ్ పోస్టు లైన శాసన మండలి వివిధ కార్పోరేషన్ చైర్మన్ల నియామకాల్లో మొదటి ప్రాధాన్యం కల్పించాలని వికలాంగుల జాయింట్ యాక్షన్ వరంగల్ కమిటీ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు .ఈ సమావేశంలో ఉప్పలయ్య ,శ్రీనివాస్,నల్లెల రాజయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.



# పూలే పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నాం: కరుణాకర్

ఫోకస్ న్యూస్ / సూర్యాపేట :



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎ.రేవంత్ రెడ్డికి తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల స మితి రాష్ట్ర కోశాధికారి పసుపులేటి కరుణాకర్ హార్థిక శుభా అభినందలు తెలియ జేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రగతి భవన్ కు సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే భవన్‌గా పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామని, పేరు మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పసుపులేటి కరుణాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంతో సాధించి కొట్లాడి తెచ్చు కున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆయంలోనైనా బీసీలకు తగిన న్యాయం జరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సంచార జాతులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తగు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం బీసీలలో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక గుర్తింపును అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ఆ దిశగా అడుగులు వేయడం సంతోషంగా ఉంది అన్నారు. ఆయన వెంట విజయ్ కుమార్ ,లక్ష్మయ్య ,జానీ మియా, ఉపేందర్, మధుకర్, వెంకటేశ్వర్లు, సుధీర్, భాస్కర్ తదితర నాయకులు ఉన్నారు.




# మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 16:

మండలం కేంద్రంలోని చర్లపాలెం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థిని, విద్యార్థులకు పోస్కో చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 పైన పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బుచ్చయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, తొర్రూర్ సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అరుణ, చైల్డ్ హెల్ప్ లైన్ మెంబర్ వీరన్న, ఉపాధ్యాయ బృందం, ఎస్సై మాట్లాడుతూ..విద్యార్థినిలపై సామాజిక మాధ్యమాల చెడు ప్రభావం చూపుతున్నాయన్నారు. వాటిని సరైన దిశగా ఉపయోగించుకొని మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని తెలిపారు.నాగవాణి మాట్లాడుతూ. విద్యార్థినిలు తమ చుట్టుపక్కల ఏ సమస్యలున్నా 1098కు ఫోన్ చేసి తెలుపగలరని బాల్యవివాహాలను గృహహింస లాంటివి అడ్డుకోవాలని ఈ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు లింగ బేదం లేకుండా చక్కగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం స్టూడెంట్ ఫ్రెండ్లీ టీచర్ సబీయబాను, యాకుబ్ అలీ, జయపాల్ రెడ్డి, రవీందర్ కుమార్, మల్లేశం, శ్రీనివాస్, నర్మద పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు గుర్తింపు ఏది?






హైదారాబాద్, డిసెంబర్ 17 (నేటి ఫోకస్ న్యూస్):

నాటి 1969 ఉద్యమకారులకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన భవన్లో తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో జరిగిన 1969 ఉద్యమకారుల సమావేశంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ నాటి 1969 ఉద్యమకారులు అడుక్కునేవారు అన్నారు. 1969 ఉద్యమకారులకు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం లేకుండానే ఉద్యమకారులుగా గుర్తించాలని వారి డిమాండ్ చేశారు. నాటి గాన ప్రజా సమితి లేకపోతే నేడు తెలంగాణ వచ్చేది కాదని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ పునరుద్ధరణ కోసం కృషి చేద్దామని వారు కోరారు. తెలంగాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో త్వరలో సెక్రటేరియట్ గోడలు బద్దలు కొడతామని అన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత నాటి ప్రభుత్వంలో నేడు నాటి తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయంలో తెలంగాణ ద్రోహులకే ప్రాధాన్యత దక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నాటి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వ భరించాలని డిమాండ్ చేశారు. వాటి 1969 ఉదయకారులు మారిస్తే మరో ఉద్యమానికి సిద్ధమవుతావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు నిరా కిషోర్, తెలంగాణ ప్రజా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండస్వామి, తెలంగాణ ప్రజా సమితి జనరల్ సెక్రెటరీ సానా ఉ ల్ల, పి ఆర్ ఓ రామారావు, నాయకులు కోళ్ల జనార్ధన్ సాజిద్ సికిందర్ అశోక్ కుమార్ , శ్రీహరి, రామ్ రెడ్డి, దయానంద్, లక్ష్మయ్య, రాందాస్ తదితర నాయకులు ఉన్నారు.

# సర్వ ప్రాణిసేవయే మాధవ సేవ

## శ్రీ శ్రీ త్రిదండి దేవానాద జీయర్ స్వామి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-డిసెంబర్ 16:

పట్టణంలో కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ శ్రీశ్రీ త్రిదండీ దేవనాద జీయర్ స్వామి వారు స్వామివారిని దర్శించుకున్నరు. అనంతరం ఆలయంలో నిర్వహించే ధనుర్మాస ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.తదుపరి భక్తులనుదేశించి అనుగ్రహ భాషణం చేస్తూ ధనుర్మాస వ్రత విశిష్టత,మార్గశీర్ష మాస వైభవం తిరుప్పావై స్వామి వారి అనుగ్రహం ఎలా పొందాలో విశదీకరించారు.వికాస తరంగిణి సభ్యులతో సంస్థ లక్ష్యాలను వివరిస్తూ మానవ సేవ యే మాధవ గా సర్వప్రాణి సేవ చేయడమే వికాస తరంగి ణి లక్ష్యమని,ఇందు కోసం వివిధ విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వికాస తరంగిణి లో ఉండే ప్రధాన కమిటీ బాధ్యతలను తెలిపా రు.మనం మన మనస్సు మంచిగా ఉన్నప్పుడే భగవంతుణి నామ స్మరణ, చేసినప్పుడు భగవంతు ని అనుగ్రహానికి పాత్రులు అవుతామని అన్నారు.భగవంతుడు మనను ఏ విదంగా రక్షిస్తాడో, భగవంతుని అనుగ్రహానికి ఎలా పాత్రులు కావాలో చక్కని ప్రవచనం చేశారు.భక్తులు తన్మయం తో ఆలకించారు.శనివారం నుండి మార్గశీర్ష మాసం ప్రారంభమైందని,భక్తులు ధనుర్మాసంగా ఆచరిస్తూ ఆలయంలో గోదాదేవి స్వామివారిని కీర్తించిన 30 పాశురాలను నివేదిస్తారని చెప్పారు. భగవంతుడు సర్వ వ్యాప్తి అని,ఎవరికి నచ్చిన రూపంలో వారు భగవంతుని స్మరిస్తారని, ఏకాగ్రత చిత్తం కోసం ఆలయ దర్శన చేస్తారని చెప్పారు.నూతనంగా ఏర్పాటుచేసిన గోప్రదక్షిణ గోవులను ప్రవేశింపజేసి విశేష పూజలు చేసి గోప్రదక్షిణలు చేశారు. విచ్చేసిన భక్తులకు ఆశీర్వచనములు అందజేశారు.తదుపరి డాక్టర్ కుందూరు రాజేందర్ రెడ్డి దంపతులకు స్వామి వారి శేష వస్త్రంచే ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం డాక్టర్ కొత్త యాదగిరి రెడ్డి, డాక్టర్ రామ నర్సయ్య తమ్మెర విశ్వేశ్వర్రావు,ప్రతాపని వెంకటేశ్వర్లు,గంజి విజయ్ పాల్ రెడ్డి,దామెర నరేష్,వికాస తరంగిణి సభ్యులు చలువాది సత్యనారాయణ మల్యాల వెంకటేశ్వరరావు,నాళ్ళ కృష్ణమూర్తి ఇమ్మడి రాంబాబు, కోనె నట్రాజ్ బోనగిరి శంకర్, తమ్మి ఉపేందర్ రావు ఉపేందర్ రావు,వేం శెట్టి జగదీష్, గోపారపు రామ ఉపేం దర్,చలువాది ఉపేందర్ మాశెట్టి అశోక్ ఉజ్వల రమణా రెడ్డి మా డుగుల రామూర్తి డెకరేషన్ లక్ష్మణ్ రామగిరి భాస్కరాచారి, కందిమల్ల రమేష్ చిదురాల దేవేందర్, మహిళలు భక్తులు పాల్గొన్నారు.







# పద్మాక్షి గుట్ట దగ్గర సరిగమ పార్కు తోరణం కూల్చివేతపై సమగ్ర విచారణ దర్యాప్తు జరిపించాలి..

- నల్లెల్ల రాజయ్య ప్రధాన కార్యదర్శి

వరంగల్ పౌర స్పందన వేదిక

హన్మకొండ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 16:

నగరంలోని పద్మాక్షి గుట్ట పరిసరాల్లోని మెయిన్ రోడ్డు లో సరిగమ పార్కుతోరణం ద్వారం రోడ్డు వెంట పోయే వారు తెల్లవారి చూసేసరికి నేల కూలి వున్నది.ఈ దుర్ఘటన చూసిన పార్క్ ప్రేమికులు తల్లడిల్లి పోతున్న పరిస్థితి నెలకొన్నది.కూలడానికి సాక్ష్యంగా సంబంధిత వాహన శకలాలు కూడ కనపడుతున్నవి.ఈ తోరణం కూల్చివేత కు పాల్పడిన ఘటనపై పోలీసులతో సమగ్ర విచారణ దర్యాప్తు జరిపి సంబంధిత వ్యక్తులతోనే తోరణ నిర్మాణం చేయించాలని వరంగల్ పౌర స్పందన వేదిక డిమాండ్ చేయడం జరిగింది.

